Regd. No. H. NL. 18.

12 పేజీలు 75 పైసలు

4-11-1983 శుక్రవారం

సుగుణా

మోటార్లు, పంపుసెట్లు
మోనోబ్లాకులు, పిస్టను పంపులు,
జెట్ పంపులు లభించును.

M/s మూర్తి యింజనీరింగ్ కం.,
మదరాసుపేటరోడ్డు, నెల్లూరు-1.
Phone: 5189 Res. 5152

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 54 | సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 44

Grams: XEROX
జెరాక్స్
( ఫోటోస్టాట్ )
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
దస్తావేజులు, మార్కుల జాబితాలు,
ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు
రేడియో డయాగ్రాములకు కాపీలు
తీసి యివ్వబడును.
Rtn. డి. వి. హరిబాబు
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
ఫోన్: 3649

## తుఫాన్ రాజకీయాలలో

# ఎన్.టి.ఆర్. ద్విపాత్రాభినయం !

రాష్ట్రంలో తుఫాను సహాయకార్యక్రమాలు రాజకీయమయమై గందరగోళంలో పడ్డాయి. ఘోరమైన విపత్తుకో నష్టపోయిన రాష్ట్రానికి రాష్ట్ర ప్రజలకు సహాయం చేతల్లోకంటె మాటల్లోనే ఎక్కువగా కనిపిస్తున్నది. ప్రధాన మంత్రి వచ్చివెళ్ళిననాటినుంచి తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలకు చెందినవారు పరస్పరం విమర్శించుకొంటున్నారు.

అధికారపక్షాన్ని విమర్శించడం ప్రతిపక్షం సహజగుణమని సరిపెట్టుకోకుండా తెలుగుదేశంపార్టీకూడా కేంద్రంపైన రెట్టింపు ఉత్సాహంతో విరుచుకపడుతున్నది. ఫలితంగా సహాయ కార్యక్రమాలలో రాజకీయాలు తారాస్థాయిలో ప్రవేశించాయి. ఇందువల్ల సహాయకార్యక్రమాలు మందకొడిగా జరుగుతున్నాయి. జరుగుతున్న కొద్దిపాటి కార్యక్రమాలపైన ప్రజాప్రతినిధులకు అదుపు లేకపోవడంవల్ల అనేక అవకతవకలుజరుగుతున్నట్లు వార్తలొస్తున్నాయి.

తుపానులు, వరదలు వచ్చినపుడు తక్షణ సహాయక కార్యక్రమాలు చేపట్టవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వానిది. తుపానువల్ల జరిగిన నష్టంలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఏమేరకు భరించాలి అనేవిషయంలో ప్రణాళికాసంఘం ఖచ్చితమైన మార్గదర్శకసూత్రాలను ఎప్పుడో నిర్దేశించింది. ముఖ్యమంత్రి రామారావు ఆయనపార్టీవారుమాత్రం తక్షణసహాయం చేయవలసినబాధ్యత కేంద్రానిదేనని మొత్తంనష్టాన్ని కేంద్రం భరించాలని చెబుతున్నారు. కేంద్రంతో సంఘర్షణ పడాలన్నది వారిధ్యేయంగాకనిపిస్తున్నది. కేంద్ర పెద్దవున్న పిదప ఇందిరాగాంధీ సొంత ఆస్తికాదని పోట్లాడి మరీ నిధుల తీసుకుంటామని చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీవైఖరిని ఎదుర్కొని, సహాయ కార్యక్రమాలు చేపట్టే ప్రథమబాధ్యత రాష్ట్రానిదేనని కాంగ్రెస్‌వారలు చెప్పడానికి ప్రయత్నిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రులు కాసుబ్రహ్మానందరెడ్డి, జలగం వెంగళరావు, టి. అంజయ్య, డాక్టర్ చెన్నారెడ్డి, భవనం వెంకటరాం ప్రభృతులు తుఫాను సహాయకార్యక్రమాల గురించి కేంద్రంలో నిధులు రాబట్టుకొనే విషయంలో అనుసరించవలసిన వైఖరి గురించి ఇచ్చిన సంకేతం తెలుగుదేశం పార్టీవారు పట్టించుకోవడంలేదు. పైగా మాజీ ముఖ్యమంత్రులు రాజకీయ దురుద్దేశ్యంతో ప్రకటనలు చేస్తున్నారని వారు అభిప్రాయపడుతున్నారు.

ఇందులో వాస్తవాలెలావున్నా రాజకీయ పరిణామాలకుమాత్రం ముఖ్యమంత్రి అనుసరిస్తున్న వైఖరి కారణము కాదనడం లేదు. కేంద్రంతో సంఘర్షణ పడితే నిధులెలా వస్తాయి అని అలిగే రాబట్టుకోవడం మాహక్కు అని ఆయన అంటున్నారు. కాని రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఆయన ఇప్పుడు కేంద్రంతో సంఘర్షణ

—కొరవ 8 వ పేజీలో



సినిమాల్లో సరే. రాజకీయాల్లో కూడానా?

# కాంగ్రెస్‌తో సంధికి 'ఈనాడు' విందు?

ఆర్థిక మంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావును మంత్రి పదవినుంచి తప్పించాలని తెలుగుదేశం ప్రభుత్వాన్ని తన చెప్పుచేతుల్లో ఉంచుకోవాలని విఫల ప్రయత్నం చేసిన ఈనాడు పత్రికాధిపతి శ్రీ రామోజీరావు కాంగ్రెస్ (ఇ) పార్టీతో సంధి చేసుకోవాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

ప్రధాని శ్రీమతి గాంధీకి సన్నిహితంగా ఉండే కొందరి సహాయంతో ఈ మధ్య ఢిల్లీవెళ్ళి రామోజీరావు ఈ విషయమై ప్రధాని శ్రీమతి గాంధీని కలుసుకున్నట్లు విశ్వసనీయ వర్గాలవారు తెలిపారు. అయితే ప్రయత్నాలు ఒక కొలిక్కి రావడంలేదని వారు చెప్పారు. రామోజీరావు సంధికోసం చేస్తున్న యత్నాలకు నిదర్శనమా అని భావించే విధంగా ఈ మధ్య కేంద్ర సమాచారశాఖ మంత్రి హెచ్.కె.ఎల్.భగత్ హైదరాబాద్‌లో ఒకరోజు గడిపినప్పుడు రామోజీరావు కేవలం శ్రీ భగత్ ఒక్కరినే ఆహ్వానించి విందు ఇచ్చిన విషయాన్ని వారు ప్రస్తావించారు. ఒకప్పుడు కాంగ్రెస్ (ఇ) తో సత్సంబంధాలున్న రోజుల్లో సైతం రామోజీరావు హైదరాబాద్‌లో కేంద్ర సమాచారశాఖ మంత్రికి ఎన్నడూ విందు ఇవ్వలేదు. ఇప్పుడివ్వడంలో అంతరార్థం ఏమిటి? అనే ప్రశ్న తలెత్తక మానదు. ఈనాడు పత్రికకు అటు కాంగ్రెస్‌తో పొత్తు కుదరకపోవడం, ఇటు తెలుగుదేశంతో సత్సంబంధాలు లేకపోవడం వంటి కారణాలవల్ల ఆ పత్రిక పాఠకులు పత్రికలో ఒకరోజు తెలుగుదేశానికి అనుకూలంగా కాంగ్రెసుకు వ్యతిరేకంగా, మరొకరోజు తెలుగుదేశానికి వ్యతిరేకంగా, కాంగ్రెసుకు అనుకూలంగా, అభిప్రాయాలను చదివి అయోమయంలో పడిపోతున్నారు.

సిమెంట్ వినియోగదార్లకు శుభవార్త!

జగత్ విఖ్యాతిగాంచిన
కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
సిమెంట్ ప్రాజెక్టు వారి
అద్వితీయ ఉత్పత్తి
కోరమాండల్ సిమెంట్
స్టాకిస్టుగా
నెల్లూరులో మేము నియమింపబడినామని తెలుపుటకు
సంతోషిస్తున్నాము.

త్వరలో అమ్మకం ప్రారంభం

కర్ణ ఏజెన్సీస్
( దేవరాయ ఏజెన్సీస్ వారి
అనుబంధ సంస్థ)
16/1027, పొగతోట - నెల్లూరు-524 001
ఫోన్: 4343. గ్రామ్స్: కర్ణ



దీపావళి పర్వదినాన
మురళీకృష్ణ మిఠాయిలతో
మీ ఇంటిల్లిపాది ఆనందించండి!

దీపావళి శుభాకాంక్షలతో
మురళీకృష్ణ స్వీట్స్
మద్రాసు బస్టాండు - నెల్లూరు

ఆయన మీదస్సే ఒక గ్రంథాలయం

# దీపాల ధీపాలుడు

మహాపండితుడు
శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి
అక్టోబరు 7న మరణించారు.
వని హేమరోజులైంది:
కాని యింతదాకా నెల్లూరులో
సంతాపసభైనా జరగక పోవడం
ఆశ్చర్యం కలిగిస్తూంది!
ఆ మహనీయునికి
డాక్టర్ కె. పురుషోత్తం
ఎం. శివరామప్రసాద్
నివాళి యిది–

"రంగముపైని కెక్కెదముగా
మరి కావ్యము చేయనేర్తువో
బాగుగ వాక్యపద్యము
సుఖంబుగ పాడగనేర్తువో రసా
భంగసభంగి వర్ణపరిపాటి
పరింతువొ లోకతత్వ పా
రంగతుడైన పద్యలహరా యని
మెచ్చ పదవ్యవింతువో"

(పమున్ల శతం)

–అని 'ఓదార్పు'లో శ్రీమాన్ నేం
బూరి రాఘవాచార్యులగారిని గర్జించిన
మేధావి దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు.



"సాహిత్యవిషయాల్లో అపదం అవినందు
కోవడం తప్పుకాదు. తప్పయితే తప్పని
చెప్పవలసిందే". అని సాహిత్యప్రియుని
చూపినవారు ఆయన వారి విద్యాగురు
వుల తండ్రిగారే; చెప్పినట్లుగా రికి ఏక
లవ్య శిష్యుడు. సాహిత్యపఠనకు నెల్లూ
రికి వచ్చినప్పుడు గురువులంకా శిష్యమిచ్చి
కృతార్థులైనవారు శాస్త్రిగారు. గురువులను
వలెనే దీపాలవారికీ ఎంతో వినయ
శిష్యుడు. వినుకొండలో బాల్యప్రాయంలో
జాషువాతో కలిసి జటకాపిత్వం అభివృగా
చెప్పడం కొనసాగించారు. నెల్లూరుకు
23 ఏళ్ళ ప్రాయంలో వచ్చి నెల్లూరువా
రయినారు; గుమ్ము పాటి యానాదిరెడ్డి
వారూటి సంజీవరెడ్డి రచితలు ఆయన
విద్యార్థి ప్రియవరదారు. కేవలం విద్వత్తు
తోనే జీవనయాత్ర సాగించారు.

దుర్భా సుబ్రహ్మణ్యశర్మ, మోచర్ల
రామకృష్ణయ్య, నవుబూరి మాలెకొం
డయ్య గార్లు దీపాలవారికి వివిధ దశలలో
సాహితీ మిత్రులు. మాలెకొండయ్యగారు
వద్ద వహించిన పనిలో అవసరమైన
పుస్తకాలు అందీయడంలో విశ్యమూ
నవి హితులై, తగిన సహాయమిస్తూ
సాహిత్య సేవలో పాలుపంచుకున్నారు
దీపాలవారు స్వస్థంగా ఉన్నంతకాలమూ
అన్ని సాహితీసభలలోనూ పాల్గొంటుండే
వారు. సాహిత్యస్పర్థ ఆయనలో వ్యక్తి
స్పర్థగా పరిణమించేదికాదు

పుస్తకం ముద్రలుగా, ఒక్కటైనా
రూపాలేకుండా ప్రచురించాలని శాస్త్రిగారి
దీక్ష. ఆయన 'భాగవత పారం శోధ
నము' ఒక నిదర్శనం. తొలిదినాలలో
ఆయనకు కాంగ్రెస్‌పైగల భక్తికి బ్రిటిష్
ప్రభుత్వంపై ద్వేషానికి 'స్వప్న ప్రయా
ణము' ప్రతిబింబం. వీరి విమర్శనా పాట
వానికి పరాకాష్ఠ 'ఓదార్పు' ఇంత నిశిత
మైన విషయమే ప్రధానమైన విమర్శ
మేముగూడా వ్రాయలేము" అని చెళ్ళ
పిళ్ళ వారు ప్రశంసించినట్లు దీపాలవారే
చెప్పారు. ఆయన ఖండకావ్యాలు చాలా
రచించినవి. 1927 నాటి పెద్దగాలివానను
వర్ణిస్తూ ఆయన వ్రాసిన 'నెల్లూరి గాలి
వాన' బాగా ప్రచారం పొందిన ఖండ
కావ్యం.

శాస్త్రిగారి 'సాహిత సమీక్ష' బహు
భాషా పరిశీలకు కారాని. జీవిత

–కొరవ 8 వ పేజీలో


దీపావళి శుభాకాంక్షలు




"శ్రీటెక్స్" బనియన్లు, డ్రాయర్లు, ఉపయో
గించండి. మన్నిక పొంది, ఆదా చేయండి.
మరేదీ శ్రీటెక్స్‌కు సాటిరాదని తృప్తి పొందండి
అందరికి అందుబాటులోనిది!

శ్రీటెక్స్ మాత్రమే
అందమైన అన్ని రంగులలో మిమ్ములను
ఆనంద పరుస్తుంది.

SRI RAJYALAKSHMI
KNITTING MILLS
W 14/163 A, GADDAMVARI STREET,
NEAR TRUNK ROAD,
NELLORE - 524 001 (A.P.)


# కొత్త సాంస్కృతిక ప్రపంచానికి తలుపులు తెరుచుకున్నాయి!

వైవిధ్యంతో, సంక్లిష్టతతో మరెన్నో
ఎత్తుపల్లాలతో మన కళ్ళముందు పరచు
కున్న జీవితగమనాన్ని వున్నది వున్న
ట్లుగా కళారూపాల్లో బంధించే కాలం తెర
మరుగయింది. జీవిత దృక్కోణాలను
శాస్త్రీయంగా విశ్లేషించి వివరిస్తూ కళా
రూపాల ద్వారా తెలియజేయడం కూడా
దాదాపు తెరమరుగయింది. నేటి అస్త
వ్యస్త సామాజిక, ఆర్థిక, రాజకీయ పరి
స్థితుల శరవేగంగా మారుతున్న ఈ
క్లిష్టకాలంలో జీవిత విశ్వరూపాన్ని కళా
రూపాల్లో బంధించేవ్యక్తి వున్నది వున్న
ట్లుగా చిత్రీకరించడం మాత్రమే సరిపోదు.
విశ్లేషణ వివరణకూడా అంత నిండు
తనాన్నివ్వదు. కావలసిందల్లా శాస్త్రీయ
మైన అవగాహనతో, స్పష్టమైన ఆలో
చనతో ఉత్కృష్టమైన జీవితాన్ని మరింత
పదును పెట్టేందుకు తీర్చిదిద్దేందుకు ఒక
నూతన మానవుని ఆవిష్కరణకు కళా
రూపాల తోడ్పడడం - దీన్ని ఈనాటి
కాలం డిమాండ్ చేస్తున్నది.

కాలంచేస్తున్న డిమాండ్ కు అను
గుణంగా సమాజంలోని పురోగామిశక్తులు
ఎప్పుడూ ఒక అడుగుముందువుంటూ ఆలో
చిస్తూ కళను జీవితంతో పెనవేసి, ఆ
పెనవేసిన జీవితంయొక్క నిగ్గుతేలిన
గుణాన్ని నలుగురికి తెలియజేస్తూ అగ్ర
భాగాన నిలుస్తున్నాయి.

అవో, అలాంటిమార్గంలో ఆత్మ
స్థయిర్యంతో, చిత్తశుద్ధితో, స్పష్టమైన
ప్రాపంచిక దృక్పథంతో భారత దేశ
ప్రజల మనోభావాలకు ప్రతిరూపంగా
వారి నిజమైన సంస్కృతిని మరింత
నిగ్గుతేల్చి విప్లవ సంస్కృతిగా అభి
వృద్ధిపరచడానికి, వాటిసందెల్లో ఒదిగి
పనిచేయడానికి, వారి మనసుల్లో కలి
వ్రవహించడానికి. వారి నడకలో వేగమై
ఆక్రోశించడానికి జటిలం దిక్సూచి అని
దారత విప్లవ సాంస్కృతిక సమితి
పురుడుపోసుకుంది.

## వుప్పల నరసింహం

సమాజంలో సైన్సు అభివృద్ధిచెంద
తున్నకొద్దీ జన జీవనసరళి మారుతూ
వుంది. అలాగే కళారంగాల్లోకూడా ఈ
మార్పు కొట్టొచ్చినట్లు కనిపిస్తూంది. ఇది
అత్యంత సహజమైన పరిణామం. ఐతే
పాలకులు ఈ విజ్ఞానాన్ని తమ స్వ
యోజనాలకనుగుణ్యంగా పెట్టుకొని ప్రోత్స
హిస్తున్నారన్న విషయం అందరికీ విది
తమే. ఉత్పత్తిశక్తుల ఎవరి ఆధీనంలో
వుంటాయోసహజంగానే వారిమనోభావాల
సమాజంపై రుద్దబడతాయి. కాబట్టి అల్ప
సంఖ్యాక వర్గానికి ప్రాతినిధ్యం వహి
స్తున్న నేటి పాలకుల స్వప్రయోజనాల
కోసమే నేటి సైన్సు, విజ్ఞానం, కళల
ఉపకరిస్తున్నాయని చెప్పుకోవచ్చు.

అయితే ఈ కరవమ్యో కళాల్లను

—కొరవ 8 వ పేజీలో


ఇల్లు బాడుగకు యివ్వబడును

బృందావనములో చెలిపోన్ ఎక్చేంజికి తూర్పుగా వున్న అన్నివసతులు
కలిగిన పెద్ద యిల్లు (15/253) ఆఫీసునకు గాని, కాపురమునకు పోర్షన్
లుగా గాని బాడుగకు యివ్వబడును

వివరములకు :

నెల్లూరులో 4071 కాని 3465 కాని ఫోన్ చేయవచ్చును






చార్మినార్ రూఫింగ్ రేకులు

- మన్నికైనవి
- వాతావరణంవలన చెక్కు చెదరనివి
- అగ్నిని నిరోధించగలవి
- ఆదా అయినవి

హైదరాబాద్ ఆస్‌బెస్టాస్

ASP/HACP/825/TEL

ఆథరైజ్డ్ స్టాకిస్ట్: M/s. వాకిచర్ల వీరయ్య
సంతపేట – నెల్లూరు-5 4 0 0 1
ఫోను : 3148 – 3819

ప్రభుత్వం అనేది ఒకటుందా? వ్యవసాయశాఖ సిగ్గుతో తల వంచుకోవాలి!

# యూరియా దొంగవ్యాపారం విచ్చలవిడిగా సాగిపోతూంది!

యూరియా కొరత ఈనాటిది కాదు, వస్తూనే వుంటున్నది; అయితే ఈసారే ఎక్కువ. పట్టపగలు. ఇంత బహిరంగంగా. ఇంత విచ్చలవిడిగా. ఇంత బరితెగించి వ్యాపారస్తులు బ్లాక్ మార్కెట్లో విపరీతమైన ధరకు యూరియా అమ్ముతున్నారంటే ప్రభుత్వమనేది ఒకటున్నదనుకోగలమా? జిల్లాలో పరిపాలన వున్నట్లు భావించగలమా?

గతసంవత్సరాలకంటే ఈసంవత్సరం మెరుగైన అదను అనుకూలంగా ముందుగా వచ్చినందువల్ల కొరత ఏర్పడిందని వ్యాపారస్తులు, వ్యవసాయశాఖ వాళ్ళు చెప్పవచ్చు. అదను ముందుగా వచ్చింది నిజమే; కాని ఎరువులు వేయడానికి అదను మించిపోతున్న ఈ సమయంలో కూడా కంట్రోలు ధరకు దొరకటం లేదంటే ఏమనుకోవాలి? బయట మార్కెట్లో విచ్చలవిడిగా లారీలకు లారీలు వగైరే దింపుకొంటున్నారు; విచ్చలవిడిగా కంట్రోలు ధరకు ఇవ్వవలసిన దబ్బు మాత్రం ఎక్కువగా గుంజుకొంటున్నారు, నోరు విప్పని రైతాంగం: ఎవరు ఏమి చేసినా జరిగిపోతుంది. గత ఐదారేళ్ళలో కంట్రోలు ధరకంటే ఒకటిరెండు రూపాయలు ఎక్కువకు పుష్కలంగా దొరకుతూ వచ్చిన ఎరువులు ఈసంవత్సరం చీకటి

రైతులోకం

లోకి పోయాయంటే ప్రభుత్వమన్నా, అధికార్లన్నా చలనం లేనందువల్ల తప్ప ఇంకో కారణంకాదు: ప్రభుత్వము, ముఖ్యంగా వ్యవసాయశాఖ సిగ్గుపడాల్సిన విషయం.

ఆ కథ అటుంచి. అంటే తాలికోడుక్కో ఒక రైతు ఒకబస్తా యూరియా కొనుక్కొన్నాడు. బిల్లు రూ 111.00లు. తీసుకున్నది రూ 115లు తక్కువే. అదే మర్నాడు అంటే అంతే పొమ్మన్నారు ఆరెడ్డిగారు. ఆతర్వాత ఇంకో శెట్టిగారి వద్ద మూడుబస్తాలు తెచ్చాడు ఆరైతు. బిల్లు రూ 110 00; తీసుకున్నది రూ. 120-00! బస్తా విప్పితే గడ్డలు. కాగితం ముక్కలు. చెత్తాచెదారం. ఆశెట్టిగారు ఆ రీప్యాకింగ్ చేసిన బస్తాలవి చెప్తూ దాగలేదు బస్తాలు వాపస్ తీసుకోవడమే కాకుండా అదనంగా తీసుకొన్న డబ్బు కూడా తిరిగి ఇచ్చివేశాడు: దొంగ వ్యాపారంలోకూడా కొంత నీతి

—కొరవ 8 వ పేజీలో

# రైతు కూలీరేట్లు పెరగాలట- చేసేపనిమాత్రం తగ్గాలట!

భానుమూర్తిగారి, అంటే మార్క్సిస్టు పార్టీకి చెందిన జిల్లా వ్యవసాయకూలీ సంఘం ఇటీవల సమావేశమై ఒక తీర్మానం చేసినట్లు పత్రికల్లో చదివాము జిల్లాను రెండుకోతాలుగా విభజించి. రేపు వరి కోతలకు ఒకకోతాలో పదిరూపాయలు, ఇంకోకోతాలో తొమ్మిదిరూపాయలు దిన కూలి ఇవ్వాలనేది ఆతీర్మాన సారాంశం. ఈ తీర్మానం చదివినప్పుడు ఈ రచయితకు నవ్వు వచ్చింది. మొన్న ఎడగారు వరికోతలకు, మొంగోలుకు నారు పేతలకు తమ ప్రభావంతో వ్యవసాయకూలీలం చెల్లిన కొరాయిపెట్టినట్లు. ఇకముందు కూలీరేట్లకు తాము శాసించి రైతులచేత ఇప్పిస్తున్నట్లు మార్క్సిస్టు వ్యవసాయ కూలీసంఘం తీర్మానంలో ధ్వనిస్తుంది

ఇదేమి న్యాయమండీ మార్క్సిస్టు భానుమూర్తిగారూ?

మార్క్సిస్టులు సిఫారసు చేసిన కూలి రేట్లు కాలక్షేపం పట్టినపనే చెప్పాలి. మొన్న ఎడగారు కోతలకుగాని; అపిమ్మట మొంగోలుకు పేతలకుగాని పదిరూపాయలనేది నెల్లూరు ప్రాంతంలో కనీసకూలి అయింది. పనిఒత్తిడినిబట్టి అవసరాన్నిబట్టి రోజుకూలి మగమనిషికైతే అన్నం పెట్టి పదిమూడు పద్నాలుగు రూపాయల వరకు పోయింది. అందువల్ల మార్క్సిస్టులు పదిరూపాయల రేటు నిర్ణయిస్తూ తీర్మానించడమనేది హాస్యాస్పదంగా వుండదా? ఏ వ్యవసాయకూలీల అభిమానాన్ని చూరగొనడానికి, వారి మెప్పు పొందడానికి పదిరూపాయలరేటు నిర్ణయించారో, ఆ వ్యవసాయకూలీలే నవ్వుకోరా?

వ్యవసాయరంగంలో పరిస్థితి తారుమారైంది. అనాడు వ్యవసాయకూలీలు రైతు దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి వుండినారు; ఈనాడు రైతును శాసించగలిగిన స్థితికి వచ్చారు. ఇదివరకు రైతు పెట్టిందేభిక్ష. నిర్ణయించిందే కూలి: ఈనాడు వ్యవసాయకూలి నిర్దేశించిన ప్రకారం రైతు పోవలసి వస్తున్నది 'గ్రీన్‌రెవల్యూషన్'తోటి వ్యవసాయ

—కొరవ 8 వ పేజీలో

# పెండ్లిండ్లు

## దేవసేన-రమేష్

గూడూరు సమితి మాజీ అధ్యక్షుడు, విద్యావంతుడైన సంస్కారి, నెమ్మదస్తుడు శ్రీ సి. సి. ఆర్. గోపాలరెడ్డి తన కుమార్తె దేవసేన, మాజీ మునిసిపల్ కౌన్సిలర్ స్వర్గీయ కామిరెడ్డి జయరామరెడ్డి కుమారుడు. బికాం, పట్టభద్రుడు రమేష్‌రెడ్డి వివాహం 22 తేది శ్రీ వెంకటేశ్వర కళ్యాణమంటపంలో బంధుమిత్ర జన సమ్మర్దంతో ఘనంగాజరిపించారు. మాజీ మంత్రి శ్రీ ఎస్. జనార్దనరెడ్డి తదితర రాజకీయ ముఖ్యులు పెళ్ళికిహాజరయ్యారు

## మునసబుగారింట పెళ్లి

నెల్లూరు బిట్ 2 గ్రామమునసబు 'గ్రామదీపం' పత్రికాసంపాదకుడు, పొట్టివాడైనా గట్టివాడు శ్రీ టంకసాల వరీ నారాయణరావు కుమార్తె వెంకటలక్ష్మి: హైదరాబాద్ శ్రీ మారేపండ కృష్ణారావు కుమారుడు, భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ ఉద్యోగి అనంతనాగరాజరావు వివాహం 18తేది శిఖరంవారివీధి ఆర్యవైశ్య కల్యాణ నిలయంలో జరిగింది.

## నాగజ్యోతి - శ్రీనివాసులు

ఏర్‌ప్రైస్ యజమాని, రెఫ్రిజిరేటర్ల ఏజెంటు శ్రీ యు. నరసింహం కుమార్తె నాగజ్యోతి; బాలాజీ ఏజెన్సీస్. స్వర్గీయ ఎ. శ్రీరాములు కుమారుడు శ్రీనివాసులు వివాహం 21 తేది పాండురంగ అన్నదాన సమాజంలో జరిగింది.

## సప్తగిరి కళ్యాణం

సప్తగిరిలాడ్జి యజమాని, సర్వేపల్లి హైస్కూలు దాత శ్రీ కె సత్యనారాయణ కుమార్తె కమల; కందుకూరు శ్రీ డి. సుబ్రామయ్య కుమారుడు బి. టెక్.

—కొరవ 8 వ పేజీలో


Bumper Off-Season Discount



NEW
Kelvinator
REFRIGERATORS
SALES AND SERVICE
ఆథరైజ్డు స్టాకిస్టు:
సాయినాధన్ & కో.,
ట్రంక్‌రోడ్, నెల్లూరు. ఫోన్: 5078






దేశమంతటా ప్రఖ్యాతి గాంచినది
ప్రతి ఇంటా ఉండదగినది
ప్రెస్టీజ్
ప్రెజర్ కుక్కర్లు
సేల్సు అండ్ సర్వీస్:
బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి - నెల్లూరు.
ఫోన్: 42 2






Feel Free
and
Comfort
Use Always
ROSY
SANITARY
NAPKINS
A Quality Product of :
M/s. B. V. BROTHERS
PHARMACEUTICALS





OFF - SEASON PRICE
ALLWYN
REFRIGERATORS
( LIMITED STOCKS )
—: CONTACT :—
AUTHORISED MAIN DEALERS &
SERVICE CONTRACTORS
బాబు ఎలక్ట్రానిక్స్ - కాపువీధి - నెల్లూరు ఫోన్ : 4212

సినిమా వ్యామోహంతో మద్రాసు సెంట్రల్ స్టేషన్‌లో దిగిన

# ఇద్దరమ్మాయిల కథ

కన్యాకుమారి, ధనలక్ష్మి అనే పదిహేనేళ్ళ ఇద్దరమ్మాయిలు కృష్ణాజిల్లాలో పదవతరగతి చదువుతున్నారు. ఈ యిద్దరూ కృష్ణంరాజు అభిమానులు.

ఆయన నటించిన సినిమా విడుదలయిందంటే, యింట్లో చెప్పకుండా, మర్నాడు స్కూలుకు వంగనామాలు పెట్టి సినిమాకు వెళ్ళేవారు.

కాలమ్
బ్రహ్మానందరావు

ఈ యిద్దరూ కొన్నాళ్లుగా అందంగానే ఉండటంతో, ఇటీవలె యితర విద్యార్థినులు "మీరు అందంగా ఉన్నారు, సినిమాల్లో నటించకూడదా" అనేవారట. దాంతో వారికి ఆ కోరిక కలిగింది. ఎలాగైనా సినిమాల్లో నటించాలని ఒక శుభముహూర్తాన యింట్లోంచి

వెళ్ళేటప్పుడు ఆరువందలరూపాయలు తీసుకొని స్కూలుకు వెళ్తున్నామని చెప్పి బయలుదేరారు. మచిలీపట్నం చేరి రెండువందల రూపాయలకు యిద్దరూ చీరలు కొనుక్కొని సర్కార్ ఎక్స్‌ప్రెస్ ఎక్కారు.

ఇద్దరూ పొద్దున్నే సెంట్రల్ స్టేషన్‌లో దిగారు. తెలుగుతప్ప వారికి మరో భాష రాదు. ఎక్కడికి, ఎలాపోవాలో తెలియక దిక్కులుచూస్తూ నిల్చున్నారు. అక్కడున్న సెంట్రల్ స్టేషన్ ఆర్‌.పి.ఎఫ్. ఇన్స్పెక్టర్ దృష్టిలోపడ్డారు ఇద్దరూ. ఆయనకు సందేహం కలిగి పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్ళి వివరాలడిగింది. అంతా పూస

—కొరవ 11 పేజీలో

## సినీలోకంలో 'ఈనాడు'

'ఈనాడు' 'విజార' పత్రికల అధిపతి రామోజీరావు చిత్రనిర్మాణ సంస్థను స్థాపించారు. దానిపేరు ఉషాకిరణ్ మూవీస్. ఈ పతాకంపై నరేష్, పూర్ణిమలతో రేలంగి నరసింహారావు దర్శకత్వాన ఒక చిత్రాన్ని నిర్మిస్తారు. దీని పాటల రికార్డింగ్ ఏ.వి.ఎం. స్టూడియోలో రమేష్‌నాయుడు సంగీత సారథ్యాన

—కొరవ 11 వ పేజీలో

ఈ దేశానికి స్వతంత్రం ఎందుకు తెచ్చానయ్యా అని గాంధీని ప్రశ్నించే

# నేటి భారతం

భారతమాతా నిన్ను బంధవిముక్తి చేస్తాము.

రెండుచేతులకు సంకెళ్ళవేయబడి భారతమాత వేషంలో వున్న ఒక యువతికి ఒక యువకుడిచేత దర్శకుడు చేయించిన వాగ్దానమిది.

అర్ధరాత్రి స్వతంత్రం అంధకార బంధురం. మనదేశానికి వచ్చిన స్వతంత్రం నామమాత్రమే. స్వార్థపరుల భరతమాత చేతులకు మరలా సంకెళ్ళు బంధించారు.

కీచకుల జాతిహస్తాల్లో భరతమాత నిర్జీవంగా నర్తిస్తూవుంది. మమతలేని మానవత మరో మానభంగం చేయిస్తుంది. పేదవాడి కడుపు ఎండినా, గుడిసె

మండినా అగిపించేవాడులేడు. ధర్మము, అధికారము పేదలకు అవస్థకలిగించే వ్యవస్థగా మారిపోయింది. దరిద్రం పెరుగుతూంది ధనవంతులు మరీ పెరిగి

గిద్దలూరు
గోపాలరావు

పోతున్నారు. రాజకీయ దురంధరులకి రాజనీతి పూరదర్శిత్వానికి పునస్మానాయ నమస్కారాలు. సుశ్రిత మరొకరికి పోటు, మరోవైపు ... పోటు. రామరాజ్య నిర్మాణమంటూ కామరాజ్య విస్తరణ.

—కొరవ 11 వ పేజీలో

## ప్రశ్నలు-జవాబులు

ఎం. నారాయణస్వామి దంపూరు

కృష్ణ కృష్ణంరాజు ఒక చిత్రానికి ఎంత తీసుకుంటారు?

—కృష్ణంరాజుకన్నా కృష్ణకే ఎక్కువ. ఒక అంకెంతో పనేముంది! అందరో ... మనస్తత్వం ... 

... తారలకు నిర్మాతలా, నటులకా, దర్శకులకా?

—నిర్మాతలకు నష్టమే. హీరోలకు దర్శకులకూ 'ఇమేజ్' పెరుగుతుందని అనుకుంటారు, కాని ... వారు ... తెలుసుగదా!

వి. జగన్మోహన్ నెల్లూరు

(i) ... కృష్ణ ఒక్కరే ... 25 వేలు యిచ్చారు, ... 25 వే. మాత్రం యిచ్చారు, ఇది వారికి చిన్నతనంకాదా?

—ఇందులో చిన్నతనం ఏముంది, ఈనాడు కృష్ణకున్న సంపాదన మరే హీరోకీ లేదు. దానికి తగ్గట్లుగానే యిచ్చారు

(ii) చిరంజీవి ... పటిక ... అయినే ... ఎవరైనా యిచ్చారా?

—అందరికీ బిరుదులెవరిచ్చారో, చిరంజీవికీ వారే యిచ్చారు.

(iii) కృష్ణ నిర్మించే పద్మాలయా స్టూడియో, 'ఛత్రపతి శివాజీ' ప్రారంభమయ్యేదెప్పుడు?

—పద్మాలయ స్టూడియోస్ అయినా ప్రారంభమవుతుంది కాని 'ఛత్రపతి శివాజీ' మాత్రం కాదు.

ఎ. ఏడుకొండలు తమ్మినపట్నం

(i) 'కలిగురా' చిత్రంపై మీ అభిప్రాయం? ఆ ప్రేక్షకి ఆచిత్రంపై విషేదం ... ?

—నిజమే. అదంతా ...

(ii) విప్లవాత్మకచిత్రాల ప్రజాదరణ పొందలేకపోవడానికి కారణం?

—విప్లవాత్మక చిత్రాలను తీసే ధంగా తీస్తే ప్రజలు ఆదరిస్తారు. ఉదాహరణకు 'నేటిభారతం' చిత్రం.


నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్' తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చ్‌లైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.






National
నిప్పో స్పెషల్
ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.
INL-2470

# నేటి పొదుపే రేపటి ఆనందం

## 31-10-83 నుండి 14-11-83 వరకు నిర్వహించబడుతున్న

ప్రపంచ పొదుపు దినము మరియు జాతీయ పొదుపు ఉద్యమ పక్షోత్సవముల సందర్భమున

నెల్లూరు జిల్లా కలెక్టరు

## కుమారి కె. సుజాతారావు ఐ. ఎ. యస్ గారి సందేశము

జాతీయ పొదుపు పథకముల ద్వారా పొదుపుచేసిన ధనం మనదేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. ఇటువంటి పొదుపుల ద్వారా ప్రతి పౌరుడు తన రాబోవు అవసరములను తీర్చుకొనుటయేగాక, దేశాభివృద్ధి కార్యక్రమములలో ప్రముఖపాత్ర వహించిన వారగుదురు. మన ప్రభుత్వమువారు జాతీయ పొదుపు ఉద్యమ సంస్థద్వారా పలువిధములైన పొదుపు పథకములను అమలు పరచుచున్నారు.

ఈ ఆర్థిక సంవత్సరమునకు మన నెల్లూరు జిల్లాకు 16.20 కోట్ల రూపాయల మేరకు పెట్టుబడులను సేకరించవలెయునని లక్ష్యముగా నిర్ణయించినారు. మనజిల్లాలోని అధికారులు మరియు అనధికారుల సహాయ సహకారములతో ఈ లక్ష్యమును సులభముగా సాధించవచ్చును.

పౌరులందరు బాగుగా పొదుపు చేసుకొని జాతీయ పొదుపు పథకాలలో విరివిగా పెట్టుబడి పెట్టి అన్నిరంగములలో మనదేశమును అభివృద్ధి పరచు కొను మహత్తర కార్యక్రమములో భాగస్వాములు కావలసినదిగా ఇందుమూలమున విజ్ఞప్తి చేయుచున్నాను.

-జాతీయ పొదుపు పథకములలోని ముఖ్యాంశములు-

| వ నెం. | పథకము పేరు | వడ్డీరేటు | ముఖ్యాంశములు |
|---|---|---|---|
| 1. | పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు | 5 1/2 శాతం పన్నులేని వడ్డీ | 11,116 ఆకర్షణీయమైన బహుమతులు ఇవ్వబడును. ప్రథమ బహుమతి లక్ష రూపాయలు 5 ద్వితీయ బహుమతులు ఒక్కొక్కటి రు. 50,000 లు కనీస బ్యాలెన్సు రు. 200/-లు ఉండవలెయును చెక్కు పద్ధతికూడ కలదు. |
| 2. | 10 సం॥ పోస్టాఫీసు క్యుములేటివ్ టైం డిపాజిట్ అకౌంటు | 6 75 శాతం పన్నులేని చక్రవడ్డీ | డిపాజిట్‌మీద ఇన్‌కమ్ టాక్సు రిబేటు యివ్వబడును. ప్రతి రు. 100/-ల అకౌంటుకు రు. 16,832/-లు వచ్చును. |
| 3. | 15 సం॥ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంటు | 8.5 శాతము పన్నులేని చక్రవడ్డీ | డిపాజిట్లమీద ఇన్‌కమ్ టాక్సు రిబేటు యివ్వబడును. డిపాజిట్లకు కోర్టు జప్తులు వర్తించవు. ఈ అకౌంటు హెడ్ పోస్టాఫీసులలో మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలో ప్రారంభించవచ్చును. |
| 4. | 7 సం॥ నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు (2వ ఇష్యు) | | ప్రతి రు. 100/-లు |
| 5. | 6 సం॥ నేషనల్ సేవింగ్సు సర్టిఫికేటు (6వ ఇష్యు) | 12 శాతము చక్రవడ్డీ లేక 17 శాతము సామాన్య వడ్డీ | ప్రతి రు. 100/-లు, రు. 201-5 లు అగును. అనగా 6 సం॥లలో పెట్టుబడి రెండింతలకంటే ఎక్కువ అగును. |
| 6. | 6 సం॥ నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు (7వ ఇష్యు) | 12 శాతము | వడ్డీ ప్రతి 6 నెలలకొకసారి చెల్లించబడును. |
| 7. | 5 సం॥ పోస్టాఫీసు రికరింగ్ డిపాజిట్ అకౌంటు | 11.5 శాతం చక్రవడ్డీ | ప్రతి రు. 10/-ల అకౌంటుకు రు. 807-60లు వచ్చును. సంరక్షిత పథకం క్రింద నెలకు రు. 20ల వరకు గల అకౌంటుదార్ల లైఫ్ రిస్కుకూడా కవరు చేయబడును. |
| 8. | పోస్టాఫీసు టైం డిపాజిట్ అకౌంటు<br>ఒక సంవత్సరము<br>రెండు సంవత్సరములు<br>మూడు సంవత్సరములు<br>ఐదు సంవత్సరములు | | వడ్డీ 6 నెలలకొకసారి లెక్క కట్టి ప్రతి సంవత్సరము ఇవ్వబడును. |
| 9. | 10 సం॥ సోషల్ సెక్యూరిటీ సర్టిఫికేట్లు | 11.3 శాతము చక్రవడ్డీ | ప్రతి రు. 5000/-లు 10 సంవత్సరములలో రు. 15000/-లు అగును. పెట్టుబడిదార్ల లైఫ్ రిస్కుకూడ కవరు చేయబడును. |

జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ - నెల్లూరు

కోటి వెలుగుల దీపావళికి కోరికతీర్చే రెస్టారెంట్



# హొటల్ సింహపురి

రైల్వేస్టేషన్ రోడ్డు - నెల్లూరు

నూతన యాజమాన్యంతో

అనుభవజ్ఞులైన పనివారలతో

సింహపురి ప్రజల రుచులకనుగుణంగా

## సింహపురి రెస్టారెంట్ (A/c.)

( వెజిటేరియన్ )

4-11-83 తేది శుభ ప్రారంభం


Edited, Printed & Published by N. Seetharamamurthy at the Zamin Ryot Press, Thippirajuvari Street, Nellore. (A. P.)